నారద వర్తమాన సమాచారం

ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు : సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ
ఎస్సీ , ఎస్టీ వర్గీకరణపై అసెంబ్లీలో సీఎం రేవంత్ కీలక ప్రకటన చేశారు . సుప్రీంకోర్టు ధర్మాసనానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు .

గత ప్రభుత్వం మాదిగలను మోసం చేసిందన్న రేవంత్ రెడ్డి .. ఎస్సీ వర్గీకరణపై తమ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించిందని తెలిపారు . దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందే తెలంగాణలో వర్గీకరణ అమలు చేస్తామని .. అందు కోసం అవసరమైతే ఆర్డినె న్స్ ,తీసుకొస్తామన్నారు . సీఎం రేవంత్ రెడ్డి .

ప్రస్తుతం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలోనూ వర్గీకరణ అమలుచేస్తామని హామీ ఇచ్చారు .సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడాన్ని స్వాగతి స్తున్నామన్నారు మంత్రి దామోదర రాజనర్సింహ .

సీఎం రేవంత్ ఆరుగురు ఎమ్మెల్యేలను ఢిల్లీకి పంపి అడ్వకేట్ను నియమించి .. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుందన్నారు . తీర్పు సమన్యాయం, సమ ధర్మం అని.. అణగారిన వర్గాలకు న్యాయం చేయాలనే పోరాటం జరిగిందన్నారు .

ఈ విషయం తమ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని అభినందిస్తున్నామన్నారు .ఈ తీర్పు ఒక వర్గానికి వ్యతిరేకం కాదన్నారు ...

ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు : సీఎం రేవంత్ రెడ్డి | 1